గురుకులంలో ఐదో తరగతి ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

బోథ్, డిసెంబరు 31: తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాలు 2024-25 సంవత్సరానికి 5వ తరగతిలో ప్రవేశానికి 4వ తరగతి చదివే విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ స్వర్ణలత తెలిపారు. నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థులు జనవరి 6వ తేదీలోపు ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. అందుకు రూ.వంద చెల్లించి దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు. విద్యార్థులకు ఫిబ్రవరి 11వ తేది పరీక్ష ఉంటుందని తెలిపారు. గురుకులంలో నాణ్యమైన విద్యతోపాటు ఉచిత భోజనం, దుస్తులు, పుస్తకాలు అందివ్వడం జరుగుతుందని ఈ అవకాశం వినియోగించుకోవాలని పేర్కొన్నారు

ఆధ్యాత్మిక మార్గంతోనే మానసిక ప్రశాంతత



మాట్లాడుతున్న ఎమ్మెల్యే పాయల శంకర్

ఆదిలాబాద్ అర్బన్, డిసెంబరు31: ఆధ్యాత్మిక మార్గంతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్ అన్నారు. ఆదివారం మురళీ కృష్ణ ఆలయంలో సుందరసత్సంగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. అందరి సహకారంతో, ప్రార్థనలతో ఎమ్మెల్యే అయ్యానన్నారు. మనిషి ఆధ్యాత్మిక మార్గంలో పయనిస్తే అన్ని సమస్యలకు పరిష్కారాలు దొరుకుతాయని అన్నారు. గురువు ఆధ్వర్యంలో చేసే సాధనకు కచ్చితంగా ఫలితం లభిస్తుందన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం



క్రీడాకారులతో పరిచయం చేసుకుంటున్న ఎమ్మెల్యే అనిల్‌జాదవ్

నేరడిగొండ, డిసెంబరు31: క్రీడలతోనే మానసిక ఉల్లాసం కలుగుతుందని బోథ్ ఎమ్మెల్యే అనిల్‌జాదవ్ అన్నారు. ఆదివారం నేరడిగొండ మండలంలోని చిన్న బుగ్గారాం గ్రామంలో నిర్వహించిన తాలుకా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌లో ముఖ్య అతిథిగా పాల్గొని పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులు క్రీడల్లో రాణించాలన్నారు. క్రీడలతో స్నేహభావం పెంపొందుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ రాథోడ్‌సజన్, మండల నాయకులు దేవేందర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, బాబులాల్, విలాస్, వసంత్‌రావు, సురేందర్, పండరి, తిరుమల్ గౌడ్, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

నయా జోష్ 2024



ఆదిలాబాద్‌లో కేక్‌లు విక్రయిస్తున్న దృశ్యం



డ్యాన్స్ చేస్తున్న చిన్నారులు

- అంబరాన్నంటిన న్యూఇయర్ సంబరాలు
- మార్కెట్‌లో కేక్‌లు, నాన్‌వెజ్ వంటకాల ఘుమఘుమలు
- యువత కేరింతలు

ఆదిలాబాద్‌అర్బన్, డిసెంబరు31: 2023కు వీడ్కోలిచ్చి 2024కు వెల్‌కమ్ పలుకుతూ జిల్లాలో ఆదివారం రాత్రి నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. యువతీ యువకులు ఉదయం నుంచే ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. స్నేహితులతో కలిసి ఆనందంగా గడిపేందుకు ప్రత్యేక ఏర్పాట్లను చేసుకున్నారు. సాయంత్రం 5 గంటల నుంచి నూతన సంవత్సర వేడుకలు ప్రారంభమై అర్ధరాత్రి దాటే వరకు సందడి కనిపించింది. కేకులను కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఒకరికొకరు స్వీట్లను పంచిపెట్టుకుంటు ఆనందాన్ని వ్యక్తం చేశారు. అర్ధరాత్రి సరిగ్గా 12గంటలకు భారీగా టపాసులు, కేరింతలు కొడుతూ నూతన సంవత్సరానికి ఘనస్వాగతం పలికారు. వేడుకల నేపథ్యంలో పోలీసులు గత రెండు మూడు రోజులుగా అప్రమత్తంగా ఉండాలంటూ సోషల్ మీడియాలో విస్తృత ప్రచారం చేస్తున్నారు. తాగిన మైకంలో వాహనాలు నడుపరాదంటూ, బయటకు వస్తే జరిమానాలు తప్పవంటూ హెచ్చరికలు చేశారు. బార్, పబ్బులకు, వైన్స్‌లకు అర్ధరాత్రి వరకు అవకాశం కల్పించగా డీజే సౌండ్ బాక్సులు అమర్చడానికి అనుమతులు లేవని స్పష్టం చేశారు. నియమ నిబంధనలను అతిక్రమించిన వారిపై చర్యలు తప్పవన్నారు. అర్ధరాత్రి ఒంటి గంట తర్వాత ప్రజలు ఎవరు రోడ్లపై సంచరించవద్దన్నారు. దీంతో మద్యం వ్యాపారులు ముందుగానే భారీగా మద్యాన్ని డంపు చేసుకున్నారు. ఈ సారి భారీగానే మద్యం అమ్మకాలు జరుగుతాయని ఎక్సైజ్ శాఖ అధికారులు అంచనాలు వేస్తున్నారు. కొన్ని ప్రైవేట్ సంస్థలు నూతన సంవత్సర వేడుకల సందర్భంగా సెలవులను కూడా ప్రకటించాయి.

శుభాకాంక్షల వెల్లువ..

అర్ధరాత్రి తర్వాత బ్యాండ్ మేళాలతో కేరింతలు కొడుతూ 2024నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. న్యూ ఇయర్ వేడుకలు జరుపుకోవడం కోసం స్నేహితులంతా ఒక్కదగ్గర కలిసి ఆనందంగా గడిపారు. అర్ధరాత్రి గడియారం ముళ్లు 12గంటల పైకి రాగానే ఒక్క సారిగా బాణాసంచాకాల్చి భారీ శబ్దాలతో హ్యాపీ న్యూఇయర్ అంటూ సంతోషంగా శుభాకాంక్షలు చెప్పుకున్నారు. కుటుంబ సభ్యులతో పాటు స్నేహితులు, బంధువులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ముఖ్యంగా సామాజిక మాధ్యమాలైన వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్ట్రాగ్రామ్‌ల ద్వారా శుభాకాంక్షల మెసేజ్‌లు హోరెత్తించాయి.

యువకుల సందడి..

న్యూయర్ సందర్భంగా మార్కెట్ సందడిగా మారింది. కేకులు, స్వీట్లు, టపాసులు, నాన్‌వెజ్, మద్యం కొనుగోలుదారులతో అర్ధరాత్రి వరకు మార్కెట్లన్నీ కిటకిటలాడాయి.నూతన సంవత్సర వేడుకలకు అనుగుణంగా వ్యాపారులు ప్రత్యేక ఏర్పాట్లను చేశారు. యువతను ఆకర్షించేందుకు వివిధ ఆకారాల్లో భారీ కేక్‌లను తయారు చేశారు. కొందరు వ్యాపారులైతే డీజేలు,రంగు రంగుల విద్యుత్ లైట్లను ఏర్పాటు చేసి స్వాగతం పలికారు. జిల్లా కేంద్రంలో ప్రధాన కూడళ్లయిన ఎన్‌టీఆర్‌చౌక్, కలెక్టర్‌చౌక్, వినాయక్‌చౌక్, నేతాజీ చౌక్, అంబేద్కర్‌చౌక్, పంజాబ్‌చౌక్‌లలో ప్రత్యేకంగా టెంట్‌లు వేసి కేక్‌లు, నాన్‌వెజ్ విక్రయాలు జరిపారు. సాయంత్రం నుంచే కేక్‌ల కొనుగోళ్లు ఊపందుకున్నాయి. నాన్‌వెజ్ కోసం మందుప్రియులు భారీగా ఎగబడ్డారు. ఈ సారి డిసెంబరు 31 ఆదివారం రావడంతో కొందరు నాన్‌వెజ్, మద్యం ప్రియులు ఉదయం నుంచే వేడుకలను మొదలుపెట్టారు. అర్ధరాత్రి వరకు మద్యం షాపులకు ప్రభుత్వం అనుమతి ఇవ్వడంతో విచ్చలవిడిగా మద్యాన్ని కొనుగోలు చేశారు.

పరిమితులకు లోబడే..

న్యూఇయర్ వేడుకలను స్నేహితులు, కుటంబ సభ్యులతో ఆనందంగా గడుపుకోవాలని పోలీసులు సూచిస్తున్నారు. పరిమితులకులోబడే న్యూయర్ వేడుకలను జరుపుకోవాలని హెచ్చరిస్తున్నారు. మద్యం మత్తులో అతి చేయరాదంటూ సంతోషంగా న్యూఇయర్ వేడుకలను జరుపుకోవాలని, అర్ధరాత్రి దాటిన తర్వాత మద్యం మత్తులో బైక్‌లు నడపడం, ట్రిఫుల్ రైడింగ్, స్నేక్ డ్రైవింగ్ చేస్తూ ఇతరులకు ఇబ్బందులు కలిగించే విధంగా భారీ శబ్దాలు చేస్తే చట్టరీత్యా చర్యలు తప్పవటున్నారు. అర్ధరాత్రి 12గంటల తర్వాత రోడ్లపై కేక్‌లు కట్ చేసి డీజేలు పెట్టి డ్యాన్సులు చేసిన, మద్యం సీసాలను ధ్వంసం చేస్తూ బహిరంగ ప్రదేశాల్లో అతి చేస్తూ మద్యం తాగిన, అసభ్యకర సందేశాలు, ఫొటోలు, వీడియోలను పంపిన వారిపై చర్యలు ఉంటాయని పోలీసులు సూచిస్తున్నారు. ప్రతి పోలీసు స్టేషన్ పరిధిలో తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు జరుపుతామని, ఇంట్లోనే ప్రశాంతంగా వేడుకలను నిర్వహించుకోవాలని సూచిస్తున్నారు.క్షణికావేశంలో తాత్కాలిక ఆనందం కోసం చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడరాదని హెచ్చరిస్తున్నారు.



నాన్‌వెజ్ వంటకాల అమ్మకాల దృశ్యం



కేక్ కట్ చేస్తూ.. చిన్నారుల జోష్

భావితరాలకు సంస్కృతి, సంప్రదాయాలు అందిస్తున్న రాయిసెంటర్లు



కొమురంభీం విగ్రహానికి నివాళులర్పిస్తున్న పీవో, ఆదివాసీలు

ఉట్నూర్, డిసెంబరు31: ఉమ్మడి జిల్లాలోని ఆదివాసీలు తమ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించే ప్రయత్నాలు చేస్తూ ఉండడం అభినందనీయమని ఉట్నూర్ సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి చాహత్‌బాజ్‌పేయి అన్నారు. ఆదివారం ఉట్నూర్ కొమురంభీం ప్రాంగణంలో ఉన్న పీఎంఆర్సీ సమావేశ మందిరంలో 37వ గోండ్వాన పంచాయతీరాయి సెంటర్ వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అంతకు ముందు కొమురంభీం ప్రాంగణంలో ఉన్న భీమ్ విగ్రహానికి రిటైర్డ్ ఐఏఎస్ అధికారి దాసరి శ్రీనివాసులుతో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలోని గిరిజనులందరు తమ పిల్లలను బాగా చదివించాలని ఆకాంక్షించారు. ఐటీడీఏ ద్వారా విద్య, వైద్య రంగాల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నామని అన్నారు. రిటైర్డ్ అధికారి దాసరి శ్రీనివాస్‌లు మాట్లాడుతూ ఆదివాసీల నుంచి ఒక ఐఏఎస్ అధికారిని చూడాలని ఉందన్నారు. గొండ్వాన పంచాయతీరాజ్ సెంటర్ సంయుక్త కార్యదర్శి కుమ్రవిఠల్ మాట్లాడుతూ ఆదిలాబాద్ జిల్లాలో 34రాయి సెంటర్లు పని చేస్తున్నాయన్నారు. రాయిగూడ సార్మెడి పంద్రా అమృతరావు, జరిసార్ మేడి మండాడి డెవలప్‌రావులు మాట్లాడుతూ రాయిసెంటర్లు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ఐటీడీఏ ద్వారా నిధులు కేటాయించాలని అన్నారు. కార్యక్రమంలో ఆదివాసీ ప్రతినిధులు మడావి రాజు, డాక్టర్ తొడసం చందు, మరుసుకోల తిరుపతి, మూతిరాంమడావి ఆనంద్‌రావు, సలాం దేవరావు, హీరకుంరజాకు, పీవీటీజీ ఏపీవో ఆత్రంబాస్కర్, రిటైర్డ్ ఎస్‌డీసీ గట్టయ్య, పేసా జిల్లా కోఆర్డినేటర్‌వసంతరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ల్యాప్‌టాప్‌ల పంపిణీ



విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు అందజేస్తున్న కలెక్టర్

ఆదిలాబాద్ అర్బన్, డిసెంబరు 31: షెడ్యూల్డు కులాల అభివృద్ధి శాఖ ద్వారా ఎస్సీ విద్యార్థులకు కృషల వెల్ఫేర్ ఫండ్ కింద మంజూరైన ల్యాప్‌టాప్‌లను ఆదివారం కలెక్టర్ రాహుల్‌రాజ్ కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ప్రతిక్ (ఐఐటీ తిరుపతి), శ్రేయవంశీ(ఎన్‌ఐటీవరంగల్), సుమిత(ఐఐఐటీ బాసర) ఇంజనీరింగ్ విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భాగా చదివి మంచి ఉద్యోగాలను సంపాదించి ఉన్నత స్థానాల్లో స్థిరపడాలన్నారు. తల్లిదండ్రులను మర్చిపోకుండా వారికి, జిల్లాకు మంచి పేరును తీసుకు రావాలన్నారు. విద్యార్థులు ఫోన్‌లను, ల్యాప్‌టాప్‌లను మంచి విషయాలకు, చదువుకు సంబంధించిన వాటికి మాత్రమే వినియోగించాలని సూచించారు. ఎస్సీ సంక్షేమ శాఖ ద్వారా కృషియల్ వెల్ఫేర్ ఫండ్ కింద తల్లిదండ్రుల ఆదాయం రూ.5లక్షలు ఉన్న వారు అర్హులని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సంక్షేమ అధికారిణి బి.సునీతకుమారి, కార్యాలయ సిబ్బంది, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అయోధ్య రామయ్య అక్షింతలతో శోభాయాత్ర



శోభాయాత్ర నిర్వహిస్తున్న దృశ్యం

ఇంద్రవెల్లి, డిసెంబరు 31: అయోధ్య రామ మందిరంలో పూజలు చేసిన తెచ్చిన అక్షింతలను విశ్వ హిందూ పరిషత్ కమిటీ సభ్యులు ఆదివారం మండలంలోని ముత్నూర్ నుంచి ఇంద్రవెల్లి వరకు శోభాయాత్ర నిర్వహించారు. సభ్యులు అక్షింతలతో జై శ్రీరామ్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా గోపాలకృష్ణ మందిరం పీఠాధిపతి యోగానంద సరస్వతి స్వామి మాట్లాడుతూ జనవరి 1 నుంచి 15 వరకు ఇంటింటికీ అక్షింతలు, సీతారామ చంద్రమూరి ఫొటోను గ్రామ కమిటీ ఆధ్వర్యంలో పంపిణీ చేస్తామన్నారు. జనవరి 22న అయోధ్యలో రాముడి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. అప్పటి వరకు అక్షింతలను ఇంట్లోని పూజా గదిలో భద్రపర్చుకోవాలని సూచించారు. అయోధ్యలో రాముడి విగ్రహ ప్రతిష్ఠ అనంతరం అక్షింతలతో ఇంటి పెద్దల ద్వారా ఆశీస్సులు పొందాలని చెప్పారు. అదేరోజు ఇంటి ముందు ఐదు దీపాలను వెలిగించాలని సూచించారు. కార్యక్రమంలో సురేష్ మహరాజ్, రాంసింగ్ మహరాజ్, గితే మారుతి మహరాజ్, విశ్వ హిందూ పరిషత్ కమిటీ సభ్యులు తదితరులున్నారు.

జైనథ్ : మండలంలోని కూర గ్రామానికి అయోధ్య రాముని అక్షింతలు ఆదివారం చేరుకున్నాయి. ఈ సందర్భంగా మండలంలోని నిరాల గ్రామంనుంచి డప్పులు భజాలు భజన సంకీర్తనల మధ్య అక్షింతలను ఊరేగింపుగా గ్రామంలోని వేంకటేశ్వర స్వామి ఆలయానికి తీసుకువచ్చారు. కార్యక్రమంలో బీజేపీ కిసాన్‌సేల్ మండల అధ్యక్షుడు ఏనుగురాకేష్‌రెడ్డి, సర్పంచ్ అడ్డిలత వెంకట్‌రెడ్డి, నాయకులు ఎస్.రాకేష్, హితేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రాహుల్, సుభాష్, దినేష్, గ్రామస్థులు పాల్గొన్నారు.

నాగోబా ఆలయ ప్రథమ వార్షికోత్సవం



ప్రవచనం చేస్తున్న దత్తు మహరాజ్

ఇంద్రవెల్లి, డిసెంబరు 31: మండలంలోని కెస్లాపూర్ నాగోబా ఆలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఆలయంలో మెస్రం వంశీయులు పీఠాధిపతి మెస్రం వెంకట్‌రావ్ పటేల్ ఆధ్వర్యంలో ఆదివాసీ గిరిజన వేదపండితుల మంత్రోచ్చరణల మధ్య నవగ్రహాల పూజలతో పాటు అష్టదీపాల పూజలు, ఘాట్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల్లో తొమ్మిది రకాల నవధాన్యలతోపాటు తొమ్మిది నవగ్రహా ఏర్పాటు చేసి మధ్యలో ఘాట్‌ను ఏర్పాటు చేసి అష్టదీపాలు వెలిగించి పూజలను మెస్రం వెంకట్‌రావ్‌పటేల్ ఆధ్వర్యంలో ఆదివాసీ గిరిజన వేదపండితులు కోడప వినాయక్‌రావు మహరాజ్, భీంరావ్ మహరాజ్‌లు వేదమంత్రోత్సవాల మధ్య నవగ్రహ పూజలు నిర్వహించారు. ఉమ్మడి జిల్లాతోపాటు ఇతర ప్రాంతాల నుంచి మెస్రం వంశీయులు తరలివచ్చి నవగ్రహల పూజల్లో పాల్గొన్నారు. అనంతరం నాగోబా దర్బార్ హాల్‌లో మెస్రం వంశీయుల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. మెస్రం వంశీయుల యువకులు ముందుకు వచ్చి శిబిరంలో రక్తదానం చేశారు.

బోథ్ మండలంలో 10.7 కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదు

ఆదిలాబాద్‌అర్బన్,డిసెంబరు31 : ఆదిలాబాద్ జిల్లాపై దట్టమైన పొగమంచు కురుస్తుండడంతో ప్రజలు వామ్మో చలి అంటూ బెంబెలెత్తి పోతున్నారు. ఆదివారం జిల్లా గరిష్ఠ ఉష్ణోగ్రత 30.3డిగ్రీలు నమోదు కాగా కనిష్ఠ ఉష్ణోగ్రత 14.6 డిగ్రీలుగా నమోదైంది. అత్యల్పంగా బోథ్ మండలంలో 10.7 కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అలాగే బజార్‌హత్నూర్ మండలంలో 11.6, నేరడిగొండ, ఇచ్చోడ మండల్లా 12.7, ఉట్నూర్‌లో 12.9, బేలలో 13.4, తలమడుగులో 13.7, ఇంద్రవెల్లిలో 13.9, గాదిగూడ, భీంపూర్ మండలాల్లో 14.2, తాంసి మండలంలో 14.6 ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. దాదాపుగా జిల్లా వ్యాప్తంగా 20 డిగ్రీల్లోపే కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. దీంతో ఉదయం రాత్రి వేళల్లో చలి తీవ్రత ఎక్కువగానే కనిపిస్తుంది. రాబోయే రోజుల్లో చలి ప్రభావం మరింత ఎక్కువగానే ఉంటుందని వాతావరణ శాఖ నిపుణులు హెచ్చరిస్తున్నారు.కాగా పొగమంచుతో వాహనదారులు లైట్లు వేసుకుని వాహనాలను నడుపుతున్నారు. చలిలోనే మున్సిపల్ కార్మికులు,పారిశుధ్య కార్మికులు, కూరగాయాలు విక్రియంచే వారు తమపనులు చేసుకోవాల్సి వస్తుంది.

నేడు అయ్యప్ప ఆలయంలో పడిపూజ

ఉట్నూర్, డిసెంబరు 31: ఉట్నూర్ మండల కేంద్రంలోని హరిహర క్షేత్రం అయ్యప్ప స్వామి ఆలయం ఎనిమిదవ వార్షికోత్సవం ఉత్సవాలను ఘనంగా నిర్వహించడానికి అయ్యప్పసేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తి చేశారు. సోమవారం ఉదయం నుంచి వేద పండితులు రజనీశర్మ, దీపక్‌దుబేల ఆధ్వర్యంలో హోమం గణపతిపూజ, పుణ్యాహవచనం, నవగ్రహ హోమం, మూల విరాట్టు అభిషేకం, మృత్యుంజయ హోమం, పూర్ణాహుతి సంప్రోక్షణ, తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. సాయంత్రం 7 గంటల నుంచి గురుస్వామి చక్రవర్తుల పురుషోత్తమాచార్యుల ఆధ్వర్యంలో పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించేలా ఏర్పాట్లు పూర్తి చేశారు. గత రెండు రోజుల క్రితం పట్టణంలోని అయ్యప్ప భక్తులు జన్నారం మండలంలోని కలమడుగు గోదావరి రేవుకు ఉత్సవ విగ్రహాలను తీసుకువెళ్లి ఆరట్టు ఉత్సవాలను నిర్వహించారు. సోమవారం జరుగనున్న వార్షికోత్సవ ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరుకావాలని అయ్యప్ప సేవా సమితి సభ్యులు కోరారు.



పిప్పల్ కోటిలో పెద్ద పోచమ్మ గుడి వద్ద భక్తుల సందడి

ఘనంగా పెద్ద పోచమ్మకు బోనాలు

భీంపూర్, డిసెంబరు31: మండలంలోని పిప్పల్‌కోటి గ్రామంలో ఆదివారం గ్రామస్థులంతా ఐక్యమత్యంగా పెద్ద పోచ్చమ్మ పండగను నిర్వహించారు. గ్రామంలో పెద్ద పోచమ్మ విగ్రహ ప్రతిష్ఠన జరిగిన 45 రోజుల సందర్భంగా మహిళలంతా బోనాలు సమర్పించారు. గ్రామానికి చెందిన ఆడపడుచులంతా పుట్టింటికి వచ్చి ఈ బోనాలలో పాల్గొన్నారు.

ప్రహసనంగా ల్యాప్‌టాప్‌ల పంపిణీ

- ఆగస్టులో కేటీఆర్ చేతుల మీదుగా ప్రారంభం ... తాజాగా మళ్లీ ప్రారంభించిన సీఎం రేవంత్
- నెలల వ్యవధిలో రెండు సార్లు ఆర్భాటంగా కార్యక్రమం
- అయినా విద్యార్థులకు అందని ల్యాప్‌టాప్‌లు
- ప్రభుత్వ పెద్దల మెప్పు కోసం యూనివర్సిటీ అధికారుల పాకులాట

బాసర, డిసెంబరు 31: బాసర ఆర్జీయూకేటీ ట్రిపుల్ ఐటీలో విద్యార్థులకు లాప్‌టాప్‌ల పంపిణీ ప్రహసనంగా మారింది. ల్యాప్‌టాప్‌ల పంపిణీని వరుసగా ఆర్భాటంగా ప్రారంభింపజేస్తున్నా అధికారులు వాటిని మాత్రం విద్యార్థులకు అందివ్వకపోవడం తీవ్ర విమర్శలకు తావిస్తోంది. ఒకేసారి కొనుగోలు చేసిన ల్యాప్‌టాప్‌లలను మొదట మంత్రి కేటీఆర్‌తో పంపిణీని ప్రారంభించడం తాజాగా మళ్లీ ఆ ల్యాప్‌టాప్‌లనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో ఆర్భాటంగా పంపిణీని చేయించడం అధికారుల తీరుపై అసంతృప్తి వ్యక్తమవుతోంది. ప్రభుత్వ పెద్ద మెప్పు కోసమే అధికారులు ఈ పని చేసినట్లు తెలుస్తోంది. విద్యార్థులకు అందించేందుకు ఈ ఏడాది విద్యాసంవత్సరం ప్రారంభంలో 1500 ల్యాప్‌టాప్‌లు కొనుగోలు చేశారు. ఈ కొత్త ల్యాప్‌టాప్‌లను ఆగస్టు నెలలో నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఐటీ హబ్ ప్రారంభోత్సవానికి వచ్చిన అప్పటి ఐటీ శాఖ మంత్రి కేటీఆర్‌చే ల్యాప్‌టాప్‌ల పంపిణీని యూనివర్సిటీ అధికారులు ప్రారంభించారు. కొంత మంది విద్యార్థులను నిజామాబాద్‌కు పిలిపించి ఆర్భాటంగా ఈ కార్యక్రమాన్ని మొదలు పెట్టారు. ఇక విద్యార్థులకు లాప్‌టాప్‌లు అందుతాయనుకున్నారు. కానీ రేపుమాపంటూ వాయిదా వేశారు. ఇంతలోనే ఎలక్షన్ కోడ్ అమల్లోకి వచ్చింది. ఇక ప్రభుత్వంలో కొలువు దీరిన విద్యాశాఖ మంత్రిచే ల్యాప్‌టాప్‌లను పంపిణీ చేయించాలని పెండింగ్‌లో ఉంచారు. విద్యార్థులకు లాప్‌టాప్‌లను అందివ్వలేదు. విద్యార్థులు, అధ్యాపకుల నుంచి అత్యవసరం ఏర్పడ్డా, ఒత్తిడి వచ్చినా కొనుగోలు చేసిన లాప్‌టాప్‌లను బయటకు తీయలేదు. తప్పని పరిస్థితులు ఎదురవడంతో గత ఏడాది చదువు పూర్తి చేసుకొని బయటకు వెళ్లిన విద్యార్థులు ఉపయోగించిన లాప్‌టాప్‌లను కొంత మందికి మాత్రమే అందించారు. అధికారుల నిర్లక్ష్యం మూలంగా లాప్‌టాప్‌లు లేకుండానే మిగిలిన విద్యార్థులు తమ చదువును కొనసాగించారు. కొత్తవి వస్తాయనుకున్న విద్యార్థులకు నిరాశ ఎదురైంది.

● మళ్లీ రెండోసారి సీఎం రేవంత్ రెడ్డి చేతి మీదుగా..

శనివారం హైదరాబాద్‌లో ల్యాప్‌టాప్‌ల పంపిణీ కార్యక్రమాన్ని యూనివర్సిటీ అధికారులు ఏర్పాటు చేశారు. కొంత మంది విద్యార్థులను హైదరాబాద్‌కు పిలిపించుకొని సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఆరు నెలల కిందట కొనుగోలు చేసిన ల్యాప్‌టాప్‌లను రెండోసారి పంపిణీని చేయించారు. ఒకేసారి కొనుగోలు చేసిన ల్యాప్‌టాప్‌లను విద్యార్థులకు ఇవ్వకుండా భద్రపరుస్తూ పలుమార్లు ప్రభుత్వ పెద్దలతో ప్రారంభించేలా చేయడం యూనివర్సిటీ అధికారులపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

● పదవుల కోసం .. నేతల వద్ద పాట్లు..

గత ప్రభుత్వ హయంలో నియమితులైన నామినెట్ పోస్టుల్లో ఉన్న వారిని ఈ ప్రభుత్వం తొలగిస్తూ వస్తుంది. ఉన్నత విద్యామండలి వైస్ చైర్మన్‌ను ట్రిపుల్ ఐటీకి ఇన్‌చార్జీ వీసీగా గత ప్రభుత్వం నియమించింది. కానీ కొత్త ప్రభుత్వం ఏర్పడగానే ఉన్నత విద్యామండలి వైస్ చైర్మన్‌ను ఆ పదవి నుంచి తొలగించింది. ప్రస్తుతం వీసీకి ట్రిపుల్ ఐటీకి ఇన్‌చార్జీ బాధ్యతలు మాత్రమే ఉన్నాయి. ఇక ట్రిపుల్‌ఐటీ డైరెక్టర్ పదవి కాలం కూడా కొన్ని నెలల క్రిందటే ముగిసింది. కొత్త ప్రభుత్వం యూనివర్సిటీ ఉన్నతమైన ఈ పోస్టుల్లో కొత్త వారిని నియమిస్తుందనే వార్తలు రావడంతో యూనివర్సిటీ అధికారులు అప్రమత్తమైనట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొత్త ప్రభుత్వ పెద్దలను ప్రసన్నం చేసుకునే పనిలో బీజీగా ఉన్నారనే వార్తలు వినిపిస్తున్నాయి. అందులో భాగంగానే లాప్‌టాప్‌ల పంపిణీని ఏర్పాటు చేసినట్లు తెలిసింది. యూనివర్సిటీ అంతర్గత సమావేశాల్లో సైతం కొందరు యూనివర్సిటీ ఉన్నతాధికారులు కొత్త ప్రభుత్వ పెద్దలతో ఉన్న పరిచయాలను సైతం తరచుగా ప్రస్తావిస్తున్నారంటే వీరికి పదవులపై ఎంత ధ్యాస ఉందో అర్థమవుతుంది.



తాజాగా ల్యాప్‌టాప్‌లను విద్యార్థులకు అందిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



ఆగస్టు 9న నిజామాబాద్ ఐటీ హబ్‌లో విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లను అందజేస్తున్న మాజీ మంత్రి కేటీఆర్

అప్పుడు కొనుగోలు చేసినవే..

● సతీష్ కుమార్, డైరెక్టర్

ఆగస్టు నెలకంటే ముందు కొనుగోలు చేసిన ల్యాప్‌టాప్‌లే శనివారం నాడు పంపిణీ చేపట్టాం. కాకపోతే విద్యార్థులు మారారు. ల్యాప్‌టాప్‌లు పాతవే అయినా ఆ నాడు ప్రస్తుతం ఇంజనీరింగ్ రెండో సంవత్సరం విద్యార్థులకు పంపిణీ చేశాం. తాజాగా ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం విద్యార్థులకు పంపిణీ ప్రారంభించాం. కొనుగోలు చేసిన ల్యాప్‌టాప్‌లన్నింటిని త్వరలోనే అందరికి అందిస్తాం.

విద్యార్థులు లక్ష్యంతో చదవాలి: ఎంపీ



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న ఎంపీ

ఇంద్రవెల్లి, డిసెంబరు 31: విద్యార్థులు చిన్న వయసులోనే లక్ష్యాలను ఎంచుకొని చదువుల్లో రాణించాలని ఎంపీ సోయం బాపురావు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని స్థానిక ఏకలవ్య గురుకుల పాఠశాలను సందర్శించారు. పాఠశాలకు చెందిన 6వ తరగతి చదువుతున్న విద్యార్థి తోడసం వెంకట లక్ష్మి నరసింహ స్వామికి ఆగాఖాన్ అకాడమీ హైదరాబాద్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో సీటు వచ్చినందుకు విద్యార్థిని శాలువాతో సత్కరించి అభినందించారు. పాఠశాలకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే సమాజం పట్ల అవగాహన కలిగి చదువులో మంచిగా రాణించి ఉన్నత లక్ష్యాలకు చేరుకోవాలని సూచించారు. అనంతరం పాఠశాల విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కాంబ్లే అనిల్, వైస్ ప్రిన్సిపాల్ విజయ, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన జడ్పీటీసీ

తలమడుగు, డిసెంబరు 31: మండలంలోని కుచ్లాపూర్ గ్రామానికి చెందిన పతని ముకుంద్ ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో వారి బాధిత కుటుంబాన్ని, అదే గ్రామానికి చెందిన కొత్తపెల్లి సుభాష్ మరణించడంతో వారి కుటుంబాన్ని, లింగి గ్రామానికి చెందిన ఆవుల పెద్దబాయి మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించిన అధైర్య పడవద్దని ప్రభుత్వపరంగా వారిని అన్నివిధాల ఆదుకుంటామని హామీ ఇచ్చారు. తలమడుగు జడ్పీటీసీ గోకగణేష్‌రెడ్డి, ఎంపీపీ కళ్యాణం లక్ష్మి రాజేశ్వర్, వారితోపాటు ఎంపీటీసీ వెంకన్న, మైనార్టీ సెల్ అధ్యక్షుడు రఫీక్, సల్లదేవన్న, మదన్ గణపతి, గుమ్ముల రాందాస్, గణేష్‌సింగ్, గంగారాం, నారాయణ గ్రామస్థులు తదితరులున్నారు.

'ప్రజలకు మెరుగైన వైద్యసేవలందించాలి'



రోగులతో మాట్లడుతున్న కంది శ్రీనివాస్‌రెడ్డి

ఆదిలాబాద్ అర్బన్, డిసెంబరు 31: ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందించాలని కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్‌చార్జీ కంది శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన నాయకులతో కలిసి రిమ్స్ ఆసుపత్రిని సందర్శించారు. ఆయా వార్డులను పరిశీలించి చికిత్సపొందుతున్న రోగులను పరామర్శించి వారికి అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం డైరెక్టర్ జైసింగ్‌రాథోడ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. రిమ్స్ ఆసుపత్రిని అత్యున్నత వైద్య కేంద్రంగా మార్చి రోగులకు, ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందించాలని సూచించారు. ఇందులో గిమ్మా సంతోష్, రఫీక్, తిరుమల్‌రెడ్డి, భూరేసురేష్, దూపేశంకర్, ఎల్మరాంరెడ్డి, గడ్డంరామ్‌రెడ్డి, సమీ ఉల్లాఖాన్, మహమూద్, రంగినేని కిషన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

మిరప పంట సాగు భలే బాగు!

● మూడేళ్లుగా మిరప పంట సాగు చేస్తూ లాభాలు గడిస్తున్న రైతులు



బోథ్, డిసెంబరు 31: మండలంలోని కౌటా (బి) గ్రామానికి చెందిన మల్లెపూల శ్రీనివాస్ అనే రైతు గత మూడు సంవత్సరాలుగా మిరప పంట సాగు చేస్తూ మంచి లాభాలను గడిస్తూ ఇతర రైతులకు ఆదర్శంగా నిలిచారు. ఈ సంవత్సరం సైతం బ్యాడ్ గీ వెరైటీ విత్తనాలను నాటి మిరపంటను సాగు చేస్తున్నారు. జిల్లాలో ఇక్కడే మొదటిసారి సాగు. కేవలం కర్ణాటక, ఖమ్మం, గుంటూరు జిల్లాలలో మాత్రమే సాగు చేసి ఈ వెరైటీ విత్తనాన్ని ఆదిలాబాద్ జిల్లాలో మొదటిసారి తాను సాగు చేస్తున్నట్లు శ్రీనివాస్ పేర్కొన్నారు. పంట ఏపుగా పండితే ఎకరానికి 40 గంటల మేరకు దిగుబడి వస్తుంది అన్నారు. ఐదు నెలల కాలం పాటు ఈ పంటను సాగు చేస్తామని బహిరంగ మార్కెట్లో పంట గిట్టుబాటు ఉంటుందన్నారు. ఎకరానికి లక్ష రూపాయల మేరకు సాగుకు ఖర్చు అవుతుందని పేర్కొన్నారు. పంటకు భలే డిమాండ్ బ్యాడ్ గీ రకం మిరప పంటకు బహిరంగ మార్కెట్లో బాగా డిమాండ్ ఉంటుందన్నారు. క్వింటాలకు 18 నుంచి 19వేల వరకు డిమాండ్ ఉంటుందని అన్నారు. పచ్చిమిర్చితో పాటు ఎండుమిర్చికి సైతం అత్యధిక డిమాండ్ ఉంటుందని పేర్కొ న్నారు. వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు, సూచనలు తీసుకొని రైతులు పంటను సాగు చేస్తే మంచి లాభాలు గడించే అవకాశం ఉంద న్నారు. ఈ దిశగా రైతులు ఆలోచించి పంటను సాగు చేసే విధంగా రైతులను ప్రోత్సహించాలని ఆయన సూచించారు. వివిధ రకాల పంటలు సాగు చేసి తాను నష్టపోనని మిర్చి సాగుతో లాభాలు ఆర్జిస్తామని పేర్కొన్నారు.



చేనులో సాగవుతున్న మిరప పంట



విద్యార్థులకు నవోదయ మాక్ పరీక్ష

కుంటాల, డిసెంబరు 31: జనవరి 20న జరిగే నవోదయ పరీక్షకు విద్యార్థులను సన్నద్ధం చేసేందుకు మండల కేంద్రం కుంటాల స్థానిక సృజనా విద్యానిలయంలో ఆదివారం మాక్ పరీక్షను నిర్వహించారు. విద్యార్థులకు పరీక్షల పట్ల భయం లేకుండా ఉండేందుకు ఈ పరీక్ష నిర్వహించినట్లు సృజనా విద్యానిలయం నిర్వాహకులు కొత్తకాపు గంగన్న, పలు పాఠశాలల నిర్వాహకులు గణేష్, శ్రీకాంత్‌లు అన్నారు. ఈ పోటీల్లో నర్సాపూర్ (జి), కుంటాల, కల్లూర్ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. ప్రతిభ కనబరి చిన విద్యార్థులకు బహుమతులు అందజేసినట్లు తెలిపారు.



మత్తులో యువత చిత్తు!

- పెరుగుతున్న గంజాయి, హుక్కా వినియోగం
- దాడులు చేస్తున్నా మారని పరిస్థితులు
- నిఘా వర్గాల వైఫల్యమేనంటూ ఆరోపణలు
- సరిహద్దుల్లోనే హుక్కా మిశ్రమం తయారీ

నిర్మల్, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): గంజాయి వ్యసనంలో చిక్కుకొని యువత ఉక్కిరిబిక్కిరవుతోంది. జిల్లాలోని పట్టణ ప్రాంతాలతో పాటు కొన్ని ప్రధాన మండల కేంద్రాల్లో యువకులు ఎక్కువ సంఖ్యలో గంజాయికి అలవాటు పడ్డట్లు ప్రచారం జరుగుతోంది. నిర్మల్, భైంసా, ఖానాపూర్ పట్టణాలలోని శివారు ప్రాంతాలు, అలాగే స్లమ్ ప్రాంతాలలో చాలా మంది యువకులు గంజాయి మత్తులో జోగుతున్నట్లు స్థానికులు చెబుతున్నారు. ఇదిలా ఉండగా గత కొన్ని నెలల క్రితం ముథోల్‌లోని ఓ గవర్నమెంట్ రెసిడెన్షియల్ స్కూల్‌కు చెందిన ముగ్గురు పదో తరగతి స్టూడెంట్స్ హుక్కా తాగుతూ పట్టుబడిన వ్యవహారం దుమారం రేపిన సంగతి తెలిసిందే. జిల్లాలో ఇప్పటివరకు హుక్కా తాగడంపై పెద్దవారికి సైతం అంతగా అవగాహన లేదని అంటున్నారు. అయితే అప్పట్లో పదో తరగతి స్టూడెంట్స్ హుక్కాకు అలవాటు పడిన వ్యవహారం ఇక్కడి మత్తు తీవ్రతకు అర్థం పట్టింది. కాగా గంజాయి అలవాటును మాన్పించేందుకు పోలీసులు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడమే కాకుండా ఊరూరా గోడ రాతలతో ప్రచారం చేస్తున్నారు. యూత్ ఎక్కువగా గంజాయికి బానిసైనట్లు ప్రచారం జరుగుతోంది. గంజాయి మత్తులో జోగుతూ యువకులు తమ చదువును, కుటుంబాన్ని మర్చిపోయి పరధ్యానంలో ఉంటున్నారని అలాగే మరికొంతమంది వికృత చేష్టలకు పాల్పడుతున్నారని పేర్కొంటున్నారు. గంజాయిపై పోలీసులు తమ దృష్టిని కేంద్రీకరించి దానిని నివారించేందుకు ప్రయత్నిస్తున్న క్రమంలోనే తెరపైకి హుక్కా రావడం పోలీసు శాఖకు కూడా సవాల్‌గా మారుతోంది. హుక్కాను సరిహద్దున ఉన్న మహారాష్ట్రలోని ధర్మబాద్, నాందేడ్, ఔరంగాబాద్ తదితర ప్రాంతాల నుంచి జిల్లాకు చేరవేస్తున్నట్లు ఆరోపణలున్నాయి. అలాగే నిజామాబాద్, బోధన్‌ల వైపు నుండి కూడా హుక్కాను జిల్లాకు తరలిస్తున్నారని అంటున్నారు. హుక్కా తాగడం వల్ల సిగరెట్స్ తాగితే వచ్చే ప్రమాదం కన్నా ము పై రెట్లు ఎక్కువగా ఉంటుందని డాక్టర్లు చెబుతున్నారు. హుక్కా మిశ్రమంలో డెబ్బై శాతం మేరకు నికోటిన్ ఉం టుందని, దీంతో క్యాన్సర్ వ్యాధి తొందరగా ఎటాక్ అవుతుందంటున్నారు. హు క్కాలో రెం డు రకాలు ఉంటాయని పేర్కొంటున్నారు. ఒకటి శీషా మరో టి మాసెల్ రకం హుక్కాలను వినియోగిస్తున్నారనిచెబుతున్నారు. వీటి వినియోగంతో క్యాన్సర్, ఊపిరితిత్తులు, జీర్ణకోశ వ్యాధులు వ స్తాయని డాక్టర్లు పేర్కొంటున్నారు. హుక్కా వినియోగం ఇప్పటికే జిలాలోని కొన్నిచోట్ల విస్తరించినట్లు ప్రచారం మొదలైంది. పరిస్థితి ఇలాగే కొనసాగితే హుక్కా వినియోగం మరింత పెరిగే ప్రమాదం లేకపోలే దంటున్నారు. సంబంధిత అధికారులు ఇప్పటికైనా గంజా యి, హుక్కా వినియోగంతోపాటు దాని మూలాలపై తో లుగా విచారణజరిపి, చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



సరిహద్దుల్లోనే హుక్కా మిశ్రమం తయారీ

జిల్లా సరిహద్దులోని మహారాష్ట్ర ప్రాంతంలో హుక్కాలో వినియోగించే టొబాకో మిశ్రమాన్ని తయారు చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. నాందేడ్, పర్బనీ, జాల్నా, ఔరంగాబాద్ ప్రాంతాల నుంచి ఈ మిశ్రమాన్ని జిల్లా సరిహద్దుల లోకి కొంతమంది చేరవేస్తున్నట్లు చెబుతున్నారు. ఈ హుక్కాలో రకరకాల ఫ్లేవర్స్ కూడా ఉంటాయంటున్నారు. వాసనతోపాటు రుచి విషయంలో కూడా వీటిని ప్రత్యేకంగా తయారు చేస్తారని పేర్కొంటున్నారు. మొలాసిస్, గ్లిజరిన్, పండ్ల గుజ్జు లాంటి వాటితో హుక్కా మిశ్రమాన్ని తయారు చేస్తున్నారని సమాచారం. ఈ మిశ్రమంతో హైనికోటిన్ తయారవుతుందని పేర్కొంటున్నారు. ఇలా తయారు చేసిన హుక్కా మిశ్రమాన్ని జిల్లాకు రహస్యంగా చేరవేసి స్టూడెంట్స్, యూత్‌కు దీన్ని అలవాటు చేస్తున్నారన్న ప్రచారం మొదలైంది.

బానిసలుగా యువత..

జిల్లాలో గత కొంతకాలం నుంచి గంజాయి వినియోగం విపరీతంగా పెరిగిపోయిందని అంటున్నారు. నిరమల్ పట్టణంతోపాటు ముథోల్, భైంసా, ఖానాపూర్ తదితర పట్టణాలలో యూత్ గంజాయికి బా నిసలుగా మారినట్టు పేర్కొంటున్నారు. చాలామంది యువకులు ప్రతీరోజు గంజాయిని సేవిస్తూమత్తులో జోగుతున్నారని చెబుతున్నారు. పట్టణ శివారు ప్రాంతాల్లోని కొన్ని ప్రత్యేక అడ్డాలలో గుట్టు చప్పుడు కాకుండా గంజాయిని విక్రయిస్తున్నారంటున్నారు.

ముథోల్, భైంసాలో హుక్కా కదలికలు

ముథోల్, భైంసా ప్రాంతాలలో హుక్కా అలవాటు విస్తరిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ముఖ్యంగా మహారాష్ట్రలోని నాందేడ్, ఔరంగాబాద్, జాల్నా తదితర ప్రాంతాల నుంచి హుక్కాకు సంబంధించిన మిశ్రమాలను ఇక్కడికి చేరవేస్తున్నట్లు సమాచారం. కొంతమంది బ్రోకర్లు ఈ దందాను కొనసాగిస్తున్నారంటున్నారు. ముఖ్యంగా యువకులకు హుక్కాను అలవాటు చేసేందుకు కొంతమంది ముఠాగా ఏర్పడినట్లు ప్రచారంలో ఉంది. కొద్దినెలల క్రితం ముథోల్ ప్రాంతంలో కొంతమంది స్టూడెంట్స్ హుక్కాను వినియోగిస్తున్నట్లు వెలుగులోకి వచ్చిన సంగతి తెలిసిదే. అప్పటి పోలీసు అధికారులు సైతం దీనిపై సీరియస్‌గా స్పందించి అన్ని విద్యాసంస్థలలో కౌన్సిలింగ్ కార్యక్రమాలను నిర్వహించారు. ఇప్పుఇకీ పోలీసులుహుక్కాపై నిఘా సారిస్తున్నప్పటికీ వినియోగం మాత్రం కొనసాగు తుందంటున్నారు.

గంజాయి కలకలం

జిల్లా ప్రాంతంలో కొంతకాలంగా గంజాయి వినియోగం రోజురోజుకు పెరుగుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. నిర్మల్ పట్టణంలోని పలు శివారు వార్డులలో గంజాయిని రహస్యంగా విక్రయిస్తున్నట్లు ఆరోపణలున్నా యి. ఇప్పటికే పదిసార్లు పోలీసులు గంజాయిని విక్రయి స్తున్న వారిని అదుపులోకి తీసుకున్నప్పటికీ ఈ తతంగాన్ని పూర్తిగా నివారించలేకపోతున్నారంటున్నారు. గంజాయికి బానిసలైన యువకులు కొన్ని ఎంపిక చేసుకున్న శివారు ప్రాంతాలలో దీన్ని సేవిస్తూ మత్తులో జోగుతున్నారంటు న్నారు. ఇక్కడి పోలీసులు పలుసార్లు కౌన్సిలింగ్‌లు నిర్వహించినా పూర్తిస్థాయిలో గంజాయి వినియోగాన్ని అడ్డుకోలేకపోతున్నారు.

గంజాయి, హుక్కా అలవాటుతో ప్రమాదం

- డాక్టర్ కృష్ణంరాజు, నిర్మల్

హుక్కా, గంజాయి అలవాటుతో ప్రాణాలకు ముప్పు వాటిల్లుతోంది. వీటిలో అత్యధిక నికోటిన్ ఉండటంతో అది క్యాన్సర్‌కు దారితీస్తోంది. ఊపిరితిత్తులపై ప్రభావం చూపి గంజాయి, హుక్కా పొగ శరీరమంతా వ్యాపిస్తోంది. దీంతో గుండె వ్యాధితో పాటు జీర్ణకోశ వ్యాధులు వస్తాయి. దీనికి అలవాటు పడ్డవారు నిత్యం మత్తులోనే ఉండేందుకు బానిసలుగా మారిపోతారు.



అయ్యప్ప స్వామికి అభిషేకం చేస్తున్న గురుస్వాములు

ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ

- పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తులు

తానూర్, డిసెంబరు31: మండల కేంద్రమైన తానూర్‌లో వాగ్దేవి విద్యాలయంలో ఆదివారం శబరిమల మహాపాదయాత్ర సునీల్ దత్ గురుస్వామి ఆధ్వర్యంలో ఘనంగా అయ్యప్పస్వామివారి మహా పడిపూజ నిర్వహించారు. ఈ పడిపూజ కార్యక్రమంలో భాగంగా గురుస్వాములు అరవింద్ స్వామి, అవినాష్ స్వామి చేతుల మీదుగా మహాగణపతి స్వామివారికి, సుబ్రహ్మణ్య స్వామివారికి అయ్య ప్ప స్వామి చిత్రపటాలకు పూలమాల వేసి అందంగా పువ్వులతో అందంగా అలంకరించారు. కుంకుమార్చనతోపాటు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అయ్యప్ప స్వామివారికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. విద్యార్థులు, అయ్యప్పస్వాములు సాంస్కృతిక నృ త్య నాట్యాలు చేసి అలరించారు. 18 మెట్లపైన ధూప దీప నైవైద్యా తో కర్పూరంతో పడిమెట్లను గురుస్వాములు, కన్యస్వాములు వెలిగించారు. హారతి కార్యక్రమాన్ని నిర్వహించి పెద్దఎత్తున మహా అన్నదానం కార్యక్రమం చేపట్టారు. అయ్యప్ప స్వామివారి మహాపడిపూజ ఆధ్యాత్మిక కార్యక్రమానికి గురుస్వాములు పుండ్లిక్ స్వామి, పోశెట్టి గురుస్వామి, బెంబర్ లక్ష్మణ్ గురుస్వామి, అయ్యప్ప దీక్షాపరులు బెల్‌తరోడా, ఏల్వి, తొండాల స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

గజ్జలమ్మకు బంగారు హారం అందజేత

కుంటాల, డిసెంబరు31: మండలకేంద్రం కుంటాల స్థానిక గజ్జలమ్మ ఆలయానికి మనాజ్‌గారి సిద్ధిరాం లక్ష్మణ్ కుటుంబ సభ్యులు గజ్జలమ్మకు తులం బంగారంతో ప్రత్యేక హారం తయారు చేయించి ఆలయ కమిటీ సభ్యుల సమక్షంలో అమ్మవారికి అలంకరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారిని శాలువాతో సత్కరించింది.



దేవుని చెరువు జాతరలో తీర్చుకుంటున్న భక్తులు

ముగిసిన దేవుని చెరువు జాతర

నర్సాపూర్(జి), డిసెంబరు 31: మండల కేంద్రంలోని భ్రమరాంబికా మల్లికార్జున స్వామి ఆలయ దేవుని చెరువు జాతర ఆదివారం ప్రశాంతంగా ముగిసింది. భక్తులు నూతనంగా పండించిన ధాన్యంతో తయారుచేసిన పాయసం, చల్లఅన్నంతో దేవునికి నైవేద్యం సమర్పించారు. ఒగ్గువారికి బంతిపూల హారంతో మొక్కులు తీరుకున్నారు. ప్రతీ ఏడాది డిసెంబరు చివరి ఆదివారం సట్టి పండుగను కుటుంబ సభ్యులతో కలిసి జరుపుకోవడం ఆనవాయితీ గా వస్తోంది. భక్తులకు పులిహోర పొట్లాలు, వాటర్ ప్యాకెట్లను మహమ్మద్ జాబీర్, డాక్టర్ దేవేందర్‌రెడ్డి ఉచితంగా పంపిణీ చేశారు. జాతరకు దిలావార్‌పూర్, లోకేశ్వరం, కుంటాల, సారంగాపూర్ మండలాల నుంచి వేలాదిమంది వచ్చారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఎన్‌సీసీ క్యాడెట్లు, పోలీసు సిబ్బంది భారీ బందోబస్తు ఏర్పాటుచేశారు. కార్యక్రమంలో సర్పంచ్ అర్గుమీది రాంరెడ్డి, యంపీపీ కొండ్ర రేఖారమేశ్, ఎంపీటీసీ మల్లేష్, గంగారాం, వైద్యుల సాగర్, గ్రామస్తులు కట్కం సంజీవ్ రెడ్డి, గుజరాతి కిరణ్, గంగారెడ్డి, దత్తురాం, సుధాకర్, నరేందర్, రాజేందర్ భక్తులకు ఇబ్బందుల్లేకుండా ఏర్పాట్లు చేశారు.



దర్శనం కోసం క్యూ కట్టిన భక్తులు



జాతరలో పాల్గొన్న ప్రజలు

ఘనంగా ధనుర్మాస ఉత్సవాలు

- ఆలయాల్లో ప్రత్యేక పూజలు
- పండితుల ప్రవచనాలు



ప్రవచిస్తున్న ఆలయ పండితులు



ప్రత్యేక పూజలు హాజరైన మహిళా భక్తులు

భైంసా, డిసెంబరు31: పట్టణంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో భక్తి పారవశ్యానికి ప్రతీకగా నిలిచే ధనుర్మాస ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. డిసెంబరు 17న ప్రారంభమైన ఉత్స వాలు ఈ నెల 14న జరిగే గోదాదేవి కళ్యాణ వేడుకలతో ముగియనున్నాయి. వేడుకలలో భాగంగా ఆలయంలో ప్రతిరోజు వేకువ జామున ప్రత్యేక పూజ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఆలయ పండితులు అచార్య మల్యాల హరిబాబు ఆధ్వర్యంలో తమిళ పాశురాల పఠనం, తిరుప్పావై ప్రవచనాల కార్యక్రమాలు వైభవంగా జరుగుతున్నాయి. వివిధ కాలనీలకు చెందిన భక్తులతో పాటు అయ్యప్పదీక్షదారులు వేడుకలకు అధిక సంఖ్యలో హజరవు తున్నారు. ఆదివారం ఆలయ పండితులు అచార్య మల్యాల హరిబాబు తిరుప్పావై ప్రవచనాలలో భాగంగా పలు పాశురాలను ప్రవ చించారు. ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా 12న కూడా మహోత్సవం, 14న గోదా దేవి కళ్యాణ కార్యక్రమాలు జరుగుతాయని వివరించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవార్ల అనుగ్రహానికి పాత్రులు ఆలయ నిర్వాహకులు వెల్లడించారు.